# 60 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో..





వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న బిగాల

- బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా
- పలు డివిజన్లలో ఎన్నికల ప్రచారం

ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా వెంట ప్రజలు

ఖలీల్‌వాడి, నవంబర్ 11 : నగరంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్లలో చేసి చూపించామని బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా అన్నారు. ఎన్నికల్లో భాగంగా నగరంలోని 8, 27వ డివిజన్ల (సీతారాంనగర్, సాయినగర్, ఆనంద్‌నగర్, మేదరి బస్తీ, రేణుకానగర్)లో శనివారం ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. నగరంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యాక రూ.45 కోట్లతో ప్రతి ఇంటికీ ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని, 2014కు ముందు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనేవారని, మిషన్ భగీరథ ద్వారా ప్రత్యేక పైపులైన్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికీ పుష్కలంగా తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గంటలపాటు తాగు నీరు అందిస్తామన్నారు. నగరంలోని అన్ని డివిజన్లు, కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, ప్రధాన రోడ్లను విస్తరింపజేశామని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని వివరించారు. ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలను నిర్మించామన్నారు. మరోసారి తనను ఆశీర్వదించాలని, నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబీమా తరహాలో 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా, రూ.400కు గ్యాస్ సిలిండర్, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యాన్ని అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పట్నం విక్రమ్ గౌడ్, వెల్డింగ్ నారాయణ, అక్బర్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు అంబాదాస్, మెగా శ్రీను, పల్లికొండ అన్నయ్య, రంగు సీతారాం, మధుసూదన్, డి.గంగాధర్, గరిపల్లి ప్రవీణ్, మచల్ పవన్ పాల్గొన్నారు.

# పటాకుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

- పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్

నిజామాబాద్ క్రైం, నవంబర్ 11 : దీపావళి పండుగ సందర్భంగా పటాకులు దుకాణాలను ఏర్పాటు చేసేవారు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసేవారు ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో పటాకుల దుకాణాలను ఏర్పాటు చేయవద్దని, అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. www.nizamabadpolice.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకొని, సంబంధిత ఏసీపీ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు.

**పటాకులు పేల్చే వారు నిబంధనలు పాటించాలి**

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు నిబంధనలు పాటించాలని సీపీ కల్మేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి 8 నుంచి రాత్రి 10 గంటలలోపు మాత్రమే పటాకులు కాల్చాలని సూచించారు. స్కూళ్లు, దవాఖానలు, కోర్టులు, ప్రార్థనా మందిరాలకు సుమారు 100 మీటర్ల పరిధిలో పటాకులు కాల్చవద్దని తెలిపారు. జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

# జాతీయస్థాయి విలువిద్య పోటీలకు అర్హత సాధించిన జిల్లా క్రీడాకారిణి



కాంస్య పతకాన్ని చూపుతున్న మద్దుల శ్రీనిక

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 11 : నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం తొండాకూర్ గ్రామానికి చెందిన మద్దుల శ్రీనిక జాతీయస్థాయి విలువిద్య పోటీలకు అర్హత సాధించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన అండర్–14 ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో శ్రీనిక ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు జిల్లాకు చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- కార్తు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- 41, 42 డివిజన్లలో ప్రచారం చేసిన మహేశ్ బిగాల



బిగాల గణేశ్ గుప్తాకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల

ఖలీల్‌వాడి, నవంబర్ 11 : బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారుగుర్తుకే ఓటు వేసి అర్బన్ ఎమ్మెల్యేగా మరోసారి బిగాల గణేశ్ గుప్తాను గెలిపించాలని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో–ఆర్డినేటర్ మహేశ్ బిగాల కోరారు. బిగాలకు మద్దతుగా నగరంలోని 41, 42 డివిజన్ల (చంద్రశేఖర్‌కాలనీ, కంఠేశ్వర్)లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, కెప్టెన్ శ్రీను, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, షేక్ అహ్మద్, పూర్ణ, జ్ఞానేశ్వర్, జింక అశోక్, మహబూబ్, ఎర్రం గంగాధర్, అంతరెడ్డి దేవి, కొండపాక రాజేశ్, గోపరి లక్ష్మణ్, హరిబాబు, చింతకాయల రాజు పాల్గొన్నారు.

# ఎంసీఎంసీ కేంద్రం పరిశీలన

- రికార్డులు తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు
- అధికారుల పనితీరుపై ఆరా



ఎంసీఎంసీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 11 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సెంటర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు చిన్మయ్ పాటిల్ ప్రభాకర్ (ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్), తాన్యాసింగ్ (ఐఏఅండ్ఏఎస్) శనివారం పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీద్వారా చేపడుతున్న పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంసీఎంసీ కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అంతకు ముందు అబ్జర్వర్లు ఐడీవోసీలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల పనితీరు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూమ్‌లో జీపీఆర్ఎస్ విధానంతో కంప్యూటర్లలో పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్లు యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఎంసీఎంసీ కమిటీ కార్యదర్శి ఎన్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య, అదనపు డీసీపీ జయరాం ఉన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905

**CHANGE OF NAME**

★ I **NOOTIN** (Old Name) W/o **SYED MOIZ** R/o.H.No:4-7-8/C, Islampura, Dist. Kamareddy 503111, has changed my name to **NUREEN BEGUM** (New Name) **W/o SYED MOIZ** for all my future purpose.
NTZ-318528

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**WANTED**

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

**CHANGE OF NAME**

★ I, GALREDDY NARAYAN REDDY, R/o. H.No. 1-56/1, Adloor, Kamareddy, TS-503 111. Changed My Name as THIRISHAM GAL REDDY, S/o. Narayan Reddy.
NT-320795

**BUSINESS OFFER**

★ మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.